యాక్విడేట్ కెనాల్ పనులను పరిశీలిస్తున్న తాండవ చైర్మన్

విశాలాంధ్ర-నాతవరం: బుధవారం తాండవ రిజర్వాయర్ కుడి కాలువ యాక్విడేట్ వద్ద మరామ్మతు పనులను తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రిజర్వాయర్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సింగంపల్లి సన్యాసిదేముడు , నీటి సంఘం నాయకుడు అల్లు సత్తిబాబు, సబ్బవరపు దేవుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు కసింకోట గోవిందు, తాండవ జె ఈ శ్యాం కుమార్ పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ లో ఇచ్చిన వినతులకు తప్పక పరిష్కారం

ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కె కోటపాడు: ప్రజా దర్బార్ లో ఇచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం లభిస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బండారు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండి , వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు పనులు చేయడంలో ఇబ్బందులు సృష్టించొద్దు అన్నారు. గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు ఉంటాయని వాటిని స్థానికంగా వీఆర్వో ఎమ్మార్వో స్థాయిలోనే పూర్తి చేయాలన్నారు. ప్రతి చిన్న ఫిర్యాదు జిల్లా స్థాయికి తీసుకువెళ్లి కలెక్టర్ స్పందనలో ఇస్తున్నారని అది సరికాదు అన్నారు. జిల్లా కలెక్టర్కు అనేక పనులు వత్తిడి ఉంటుందని కలెక్టర్కు వెళ్లే ఫిర్యాదులు తగ్గించాలన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు కుటుంబ తగాదాలు పరిష్కారానికి మండల స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీలో ఎంపీడీవో తహసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ సభ్యులుగా ఉండి స్థానిక సమస్యలు 90 శాతం పరిష్కరించే దిశగా పనిచేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ప్రజా దర్బార్ ఏర్పాటు చేయాలన్న ఆదేశాల మేరకు ఇప్పటికే మాడుగుల కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా దర్బార్లో ఇచ్చిన ప్రతి ఫిర్యాదుకు ఖచ్చితమైన సమాధానం ఇస్తారని అన్నారు. కే కోటపాడు లో జరిగిన ప్రజా దర్బార్లో అన్ని గ్రామాల నుండి సుమారు 160 ఫిర్యాదులు రాగా ఎక్కువగా రెవిన్యూ సమస్యలపై ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు తాసిల్దార్ రమేష్ బాబు పార్టీ నాయకులు రొంగలి మహేష్ జూ రెడ్డి రాము సబ్బవరపు రాము నాయుడు సర్పంచులు బొడ్డు అక్కునాయుడు దాడి ఎరుకు నాయుడు పూడినారాయణమూర్తి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా వార్షిక క్యాలండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 2025-26 సంవత్సరంనకు సంబంధించిన ఉద్యోగ మేళా వార్షిక క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25 ,26 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ఆదేశాలు అనుకూలంగా 2025-26 సంవత్సరంనకు సంబంధించి వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా క్రమం తప్పకుండా జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గల లో నెలలో రెండు ఉద్యోగ మేళాలను, ప్రజాప్రతినిధులు మరియు అధికారులను సమన్వయం చేసుకొని విజయవంతంగా జరిపించవలసిందిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

యనమలను కలిసిన జనసేన నాయకులు తోట నగేష్

విశాలాంధ్ర-పాయక రావుపేట: మాజీ స్పీకర్, శాసనమండలి మాజీ ప్రతిపక్ష నేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ను జనసేన పార్టీ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా తుని లో ఉన్న యనమల క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి రామకృష్ణుడు 42 సంవత్సరాల రాజకీయ చరిత్రకు సంబంధించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మీలాంటి నాయకులు రాష్ట్రంలో ఉండటం మా అదృష్టం అని, మీఆలోచన కనుగుణంగా భవిష్యత్తులో పనిచేసేందుకు ముందుంటామని నగేష్ రామకృష్ణతో అన్నారు.

13న గురుకుల, కళాశాల లకు ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి మరియు 11వ తరగతి ప్రవేశ పరీక్ష ఈనెల13 న ఆదివారం జరగనున్నట్లు ప్రిన్సిపాల్ చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. రామకృష్ణ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ పరీక్ష 5వ తరగతి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 వరకు జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా సెంటర్ కు https://apbragcet.apcfss.in నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్, విద్యార్థి యొక్క ఆధార్ కార్డు మరియు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో పరీక్షకి హాజరు కావాలని కోరారు. సబ్బవరం సెంటర్ నందు 5వ తరగతికి 229 మంది విద్యార్థులు మరియు 11వ తరగతికి 231 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు.

న్యాయమూర్తుల సమక్షంలో సీతారాముల వార్షిక కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-యలమంచిలి: పట్టణంలోని కొత్తపేటలో చారిత్రాత్మక సీతారాముల ఆలయంలో శాస్త్రోకంగా స్థానిక న్యాయమూర్తులు, భక్తుల సమక్షంలో వినూత్న రీతిలో సాంప్రదాయబద్ధంగా సీతారాముల వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవం రోజున సీతారాముల కళ్యాణం జరుపుకోవడం. అనంతరం ఏకాదశి రోజు న్యాయమూర్తుల సమక్షంలో వార్షిక కళ్యాణం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయం నుంచి స్థానిక న్యాయమూర్తులు, స్వగృహానికి ఎదురు సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల ఆలయం నుంచి రథంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను పురవీధులలో రథంపై ఊరేగించారు. ఎదురు సన్నాహక కార్యక్రమం అనంతరం రథోత్సవం చేపట్టి ఆలయ ఆవరణలో వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. యలమంచిలి న్యాయమూర్తులు విజయ దంపతులు, స్వాతి భవాని దంపతులు, మరో న్యాయమూర్తి తల్లిదండ్రుల సమక్షంలో సీతారాముల వార్షిక కళ్యాణాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. న్యాయమూర్తుల సమక్షంలో వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహించడం పురాతన కాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు అనుగుణంగా, న్యాయవాదులు, స్థానిక భక్తులు అందరి సమక్షంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చింతపాకలో 40 ఎకరాల సరుగుడు తోట దగ్ధం

విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణం అని ప్రాథమిక అంచనా

కోటి రూపాయలు ఆస్తి నష్టం

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని బుధవారం ఉదయం చింతపాక గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో సరుగుడు తోటలు పూర్తిగా కాలిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిది. సమీప గ్రామాలైన రైతులు గ్రామానికి చెందిన రైతులు కు సంబంధించిన సుమారు 30 మంది రైతులకు గల సరుగుడు తోట సుమారుగా 40 ఎకరాల పైబడి విస్తీర్ణం గల మూడవ సంవత్సరం ఎదుగుదల ఉన్న తోట పూర్తిగా కాలి బూడిదయ్యింది. ప్రమాదానికి గల కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని ప్రాథమిక అంచనా వేశారు. అగ్ని ప్రమాద సమయానికి ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడం తో వచ్చినప్పటికీ వాహనం వెళ్లడానికి మార్గం లేకపోవడంతో ఫైర్ ఇంజన్ సిబ్బంది ఏమీ చేయలేకపోయారు. అప్పటికే స్థానిక గ్రామ సర్పంచ్ గొలజాన శ్రీను, కూటమి నాయకులు కలిమి శ్రీను ల చొరవతో గ్రామస్తులు సహకారంతో మంటలను అదుపు చేయగలిగారు. దీనిపై గ్రామ సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ ఇటీవల సరుకుడు కర్రకు విపరీతంగా డిమాండ్ పెరగడంతో చెట్లు కోతకు రావడంతో తమ కష్టాలు తీరుతాయని రైతులు ఆనందంగా ఉన్న సమయంలో కరెంట్ షార్టు సర్ క్యూట్ తో మంటలు వ్యాపించి చేతికి అందిన సరుగుడు తోటలు దగ్ధం అయ్యాయని రైతులు చేతికి అంది వచ్చిన తోట అకారణంగా కాలి బూడిద అయిందని మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అనే చందంగా రైతులు పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉన్నదని నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో నష్టపరిహారం కల్పించి ఆదుకోవాలని కోరారు.

పల్లెబాట పట్టిన వడ్డాది జూనియర్ కాలేజ్ అధ్యాపక సిబ్బంది

విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా క్యాంపైనింగ్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు 2025-2026 ఇంటర్ ప్రథమ సంవత్సరానికి గాను విద్యార్థుల ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా మండలం లోని దిబ్బిడి, నేత వాని పాలెం గ్రామంలో కాంపెయినింగ్ నిర్వహించారు. ఈ గ్రామలలో 18మంది విద్యార్థులు కళాశాల లో ప్రవేశం కొరకు సుముఖంగా ఉన్నారని తెలిపారు ఇదే విధంగా ప్రతిరోజు కళాశాల అధ్యాపకులు టీమ్ లాగా ఏర్పడి రోజూకొక గ్రామం పర్యటన చేసి విద్యార్థుల కు ప్రభుత్వ కళాశాల పట్ల మక్కువ పెంచుతున్నారని. ప్రస్తుతం ప్రభుత్వం కళాశాలలో జాయిన్ అవుతే వారికి ప్రభుత్వ తరఫున పాఠ్య పుస్తకాలు, నోట్స్ పుస్తకాలు, బ్యాగ్, మధ్యాహ్నం భోజనం వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని అధ్యాపకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ కాంపెయినింగ్ లో కళాశాల హిందీ అధ్యాపకులు ఇ. నరసింహ మూర్తి, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాస్, తదితరులు టీమ్స్ కాంపెయినింగ్ నిర్వహిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి: సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జమీందారీ కుటుంబంలో జన్మించిన చంద్ర రాజేశ్వర రావు తన యావదాస్తిను పేద ప్రజలకు పంచి పెట్టారని గుర్తు చేశారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన రాజేశ్వరరావు ఆ భూముల మొత్తం బలహీన వర్గాల ప్రజలకు పంపిణీ చేసిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని దొరబాబు అన్నారు. విపత్తుకర పరిస్థితుల్లో సేవలు అందించుటకు గాను జన సేవాదళ్ విభాగాన్ని స్థాపించి దేశ ప్రజల మన్నాలను పొందిన గొప్ప నేత చంద్ర రాజేశ్వర రావు నేటి తరం ఆదర్శం తీసుకోవాలన్నారు. నిడారంబర జీవితాన్ని గడిపిన చంద్ర రాజేశ్వరరావు పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. కార్మిక,కర్షక ఉద్యమాలే ఆయన ఊపిరిగా భావించారని దొరబాబు తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాల సాధన కోసం పోరాటాల నిర్వహించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళులు అవుతాయని దొరబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోరిబిల్లి శంకర్రావు,వియ్యపు రాజు,విత్తనాల పోతురాజు,బోయన గోవింద, ముత్తుర్తి సూరిబాబు,కే బుజ్జి బాబు,ఈశ్వరరావు జగదీష్,సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఉచిత పాఠ్య పుస్తకాలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి. సుభాషిని చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సర ంనకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ సంవత్సరం నుండి మొదట సంవత్సరం ప్రవేశం పొందే విద్యార్థులకు కొత్త కోర్సులలో ప్రవేశం పొందుటకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు దరఖాస్తులు ఈ నెల 7నుండి 30వరకు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ గ్రూపుల్లో ప్రవేశానికి పదో తరగతి పాసయిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇంటర్ విద్యలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుక్కు దుకాణంలో అస్వస్థకు గురై యువకుడు మృతి

- కెమికల్ డ్రమ్ములు క్లీన్ చేస్తుండగా ఘటన
- రూ.కోటి పరిహారం చెల్లించాలని సిటూ డిమాండ్

పడాల అరినాద్ ఫైల్‌ఫొటో

విశాలాంధ్ర-పరవాడ/అచ్చుతాపురం: పరవాడ తహశీల్దారు కార్యాలయం సమీపంలోని తుక్కు దుకాణంలో ఫార్మా వ్యర్థాల దాటికి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి స్థానికుల వివరాలివి.. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల హరినాథ్(24) కొంత కాలంగా తుక్కుదుకాణంలో పనిచేస్తున్నాడు. ఇతనితో పాటు మరికొందరు ఈ దుకాణానికి వచ్చే సరుకును దిగుమతి చేయడంతో పాటు లోడింగు చేస్తూ ఉంటారు. ఇదే క్రమంలో పరవాడ అచ్యుతాపురం ప్రాంతాల ఫార్మా పరిశ్రమల నుంచి కెమికల్ డ్రమ్ములను కూడా తుక్కు దుకాణ నిర్వహకులు సేకరిస్తూ ఉంటారు. ఇలా సేకరించిన ఫార్మా కెమికల్ డ్రమ్ములను క్లీన్ చేస్తున్న క్రమంలో బుధవారం రాత్రి కెమికల్ దుర్వాసనకు అరునాథ్ తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. నిర్వాహకులు సరిగా పట్టించుకోకపోవడంతో తెల్లవారు జామున ఆతను మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఫార్మా డ్రమ్ములను తుక్కు దుకాణానికి సరఫరా చేస్తున్న యాజమాన్యంపైన, తుక్కు దుకాణ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోలని, ఏ ఫార్మా యాజమాన్యం అయితే తుక్కు దుకాణానికి డ్రమ్ములు సరఫరా చేసిందో ఆ యాజమాన్యం మృతుని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. పీసీబీ అధికారులు ఇలాంటి వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాలని గనిశెట్టి కోరారు.

తుక్కుదుకాణం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న గనిశెట్టి సత్యనారాయణ

చాపకింద నీరులా మతోన్మాద దాడులు : సీపీఐ

11న రాజ్యాంగం పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గొలుగొండ: దేశ రాజకీయాలు కులాలు, మతాల పైన రాజకీయ అంశముగా బిజెపి టీఆర్ఎస్ శాప కింద నీరుల మతోన్మాద దాడులు అణగారిన కుటుంబాలపై కుల వివక్ష ద్వారా దాడులు చేయడం దుర్మార్గమని జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు విమర్శించారు. బుధవారం గొలుగొండ మండలం పాత కృష్ణ దేవి పేట గ్రామంలో సిపిఐ మండల కార్యవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జి రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామనాయుడు మాట్లాడుతూ గత వైసిపి పార్టీ ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల్లో కొంతమందికి వివక్ష చూపి కార్యకర్తలు జీవితకాలం ఒకే ప్రభుత్వం కొనసాగుతున్నట్లుగా పథకాలు రైతు సమస్యల పైన ఎన్నో ఇబ్బందులు పెట్టి పక్షపాతం చూపారన్నారు. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలనకి పేద మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర వస్తువుల అధిక ధరలు పెరగకుండా సమాంతర పరిపాలన కొనసాగిస్తూ ప్రజలు మనలను పొందాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంపై బిజెపి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంలో నడవాలని అమీషా లాంటి దేశద్రోహులు విమర్శిస్తూ రాజ్యాంగానికి తూర్పు పడుతున్నారన్నారు భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులు అందరికీ ఉందని ఈ నెల 11న నర్సీపట్నం కృష్ణ ప్యాలెస్ లో రాజ్యాంగం పరిరక్షణ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు యువజనలు మేధావులు కులం మతం తేడా లేకుండా మానవ జీవనశైలంతా ఒకటే అనే భావన కలిగిన ప్రతి పౌరులు కూడా ఈ సదస్సుకు తరలి రావలసిందిగా సీపీఐ జిల్లా సమితి సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ మండల కార్యవర్గ సభ్యులు మేక భాస్కరరావు డి దుర్గాభవాని గోల్కొండ సత్యనారాయణ మర్రి అప్పలనాయుడు చిరంజీవి బాబులు సత్యనారాయణ జమీలు బాబ్జి దొర రాంబాబు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి గోపి

విశాలాంధ్ర-చీడికాడ: ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పి గోపి అన్నారు మండలంలో జి కొత్తపల్లి సచివాలయం లో బుధవారం ఆధార్ నమోదు క్యాంపును పంచాయతీ కార్యదర్శి గోపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధార్ లో తప్పు ఒప్పులను సరి చేయడానికి ప్రభుత్వం ఈ క్యాంపులను సచివాలయం వారిగా నిర్వహిస్తుందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

12న కేజే.పురంలో బాలాంజనేయస్వామి తీర్థం



విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల మండలం కస్పా జగన్నాథపురం గ్రామం మాడుగుల రూట్లో వెలిసియున్న శ్రీశ్రీబాలాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం బాలఆంజనేయ స్వామి వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 12 నిర్వహించనున్నారు. అదే రోజు హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి తిరువీధి శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి ఆలయం వద్ద బైటో భజన పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.8వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు, నాల్గో బహుమతిగా రూ.3వేలు, ఐదో బహుమతిగా రూ.2వేలు, ఆరో బహుమతిఆ రూ.1500, ఏడో బహుమతిగా రూ.1000, ఎనిమిదో బహుమతిగా రూ.800 అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు విధిగా ఒక జట్టుకు రూ.200 నామినేషన్ ఫీజు ఈ నెల 11వ తేదీ లోపు చెల్లించాలన్నారు. వివరాలకు 7036018164 నెంబరుకు సంప్రదించాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు.

మత్స్యకారులకు చిక్కిన 260కేజిల కుంభకోణం చేప

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో మత్స్యకార గ్రామమైన బంగారమ్మ పాలెం మత్స్యకారులకు కుంభకోణం అనే భారీ చేప చిక్కింది. దీంతో మత్స్యకారులు ఆ చేపను ఒడ్డుకు తీసుకొని రావడం జరిగింది కాటా పై బరువు వేసి చూడగా 260 కేజీల బరువు ఉంది. దీంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు .

పాస్టర్ ప్రవీణ్ మృతి పై పారదర్శకంగా దర్యాప్తు చేయాలి

నియోజకవర్గం క్రైస్తవ సంఘాలు డిమాండ్

చోడవరంలో శాంతియుత నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-చోడవరం : క్రైస్తవులు పై మతోన్మాద శక్తులు దాడులు చేస్తే సహించేది లేదని క్రైస్తవ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ నుండి రాజమండ్రి వస్తుండగా అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కి సంబందించిన దర్యాప్తు ను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పారదర్శకంగా చేపట్టాలని బుధవారం చోడవరం పట్టణంలో చోడవరం నియోజకవర్గం క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్సిఎం చర్చ్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ గా వచ్చి మానవహారం చేపట్టి తమ నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు పాస్టర్ ఎం. నోవహు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది రెండు వారాలు గడుస్తున్న మృతి కి చెందిన వివరాలను పోలీస్ శాఖ తెలియపరచక పోవడం దారుణమన్నారు. ఈ కేసు ను నీరు గార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. క్రైస్తవ సమాజం యావత్తు పాస్టర్ ప్రవీణ్ మృతిని హత్య గా భావిస్తున్నరని ఈ మృతి పై పోలీసులు నిగ్గు తేల్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో అందరి క్షేమం కోసం శాంతి, ప్రేమ, సహనం తో ముందుకు వెళ్తున్న క్రైస్తవులు పై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. అలాగే పాస్టర్ యేసు రాజన్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేయాలన్నారు.సీబీఐ, సిఐడి లతో విచారణ చేపట్టి మృతికి గల కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో క్రైస్తవులు పై దాడులు కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు తీసుకురావాలన్నారు. క్రైస్తవులు కు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ముందుకు సాగాలని కోరారు. అలాగే పాస్టర్ ఆకుల మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో క్రైస్తవ సంఘాల నాయకులు నోవహు, భూషణం, ఆకుల, పాస్టర్ ఎం. హెూసన్నా, యేసు రాజన్, బి. యేసుపాదం, బి. రవికుమార్, ఎన్. అజయ్ ప్రసాద్, కృపా శేఖర్, జై ప్రసాద్, అధిక సంఖ్యలో సంఘ కాపరులు, యవ్వనస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రూసూల్ డెక్కర్ పరిశ్రమలో అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం: స్థానిక సెజ్ లోగల రూసూల్ డెక్కర్ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిశ్రమలో పది రోజులుగా షడ్ డౌన్ చేసి ట్రైలు వేస్తున్న సమయంలో ఇన్సులేషన్ మీద ఫెర్మిక్ ఫియల్ ఆయిల్ పడి మండి మంగళవారం రాత్రి బాయిలర్ అగ్నిప్రమాదంకి గురై పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో కార్మికులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. కంపెనీ పూర్తిస్థాయి లో ప్రొడక్షన్ లో ఉండి ఉంటే ప్రాణ నష్టం జరిగిఉండేదని, చుట్టుపక్క కంపెనీలు, గ్రామాల ప్రజలు తీవ్ర నష్టం జరిగి ఉండేదన్నారు. పరిశ్రమలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోవడం వలన ఇటువంటి ప్రమాదాలు నిరంతరం జరుగుతున్నాయని, ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్స్పెక్టర్, లేబర్ అధికారులు తనిఖీలు చేయకపోవడం వలన యాజమాన్యాలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయని భద్రత వారోత్సవాల పేరుతో గేటు బయట బ్యానర్లు కట్టి హడావిడి చేయడం తప్ప భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ప్రమాదంలో మృతి ఉపాధ్యాయుడు కి సంతాపం

విశాలాంధ్ర -యస్ .రాయవరం :యస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు వివి రమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయనకు సంతాపం తెలిపారు .స్థానిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మౌనం పాటించారు .ఈయన మృతి పట్ల ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కర్రి ధర్మారావు సంతాపం తెలిపారు .

గ్రామాల్లో సర్వేను పరిశీలించిన ఈవోపీఆర్డీ చంద్రశేఖర్

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని గుంటపల్లి, నామవరం, సీతారాంపురం గ్రామాలలో ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖర రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను వసూళ్లు సక్రమంగా నిర్వహించాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు.

సి.సి.టి.ఎన్.ఎస్‌పై అవగాహన పెంచుకోవాలి

రాష్ట్ర ఐజి ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని సి.సి.టి.ఎన్.ఎస్ లోసమయానికి నమోదు చేయాలని, భవిష్యత్తులో అన్ని రివ్యూ మీటింగులు సి.సి.టి.ఎన్.ఎస్. ఆధారంగా నిర్వహించనున్నందున, ఎస్‌ఐలు, సిఐలు, డిఎస్పీలు దీనిపై పూర్తి అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ఐజీ ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంత నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రేవ్ కేసులు పరిశీలించడంతో పాటు, సి.సి.టి.ఎన్.ఎస్. వినియోగంలో ఉన్న అవరోధాలను తొలగించేందుకు ఐజీ పాలరాజు హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలనే దృష్ట్యా, సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో నిందితుల ఫోన్ నంబర్, ఇమెయిల్ ఐడి, ఐపీ అడ్రస్ ఆధారంగా త్వరితగతిన లోకేషన్ గుర్తించి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్‌లో ఎక్కువగా ఏ రకమైన కేసులు నమోదు అవుతున్నాయో గుర్తించి, అటువంటి కేసులను సమీక్షించి తగ్గించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెట్టీ కేసుల నమోదు, కోర్టులలో జరిమానా విధింపు తదితర అంశాలపై కోర్టు కానిస్టేబుళ్లను అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ. డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, జాతర్ల వద్ద నిఘా పెంపు చేయాలని, అలాగే పేకాట, ఓపెన్ డ్రింకింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రముఖ ఆలయాలు, ప్రార్థన స్థలాలు, లేడీస్ హాస్టళ్ల భద్రత కోసం సీసీ కెమెరాలు, లేడీస్ హాస్టల్స్ భద్రతా కు వాచ్‌మెన్ ఏర్పాటు చేయించాలన్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో ఆలస్యం లేకుండా తక్షణమే కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గంజాయి, చోరీలు నియంత్రణ, లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం, సి.సి.టి.ఎన్.ఎస్. డేటా నమోదు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డిఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మి, రమేష్, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, సురేష్, వెంకన్న, రమణయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ పోలీసు స్టేషన్ల నుండి ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

వడ్డాది జంక్షన్లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డాది లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. కీర్తిశేషులు దొండ నారిబాబు సత్యనారాయణమ్మ పుణ్య దంపతుల జ్ఞాపకార్థం గా గత 12 సంవత్సరాలుగా వడ్డాది జంక్షన్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని ప్రతి ఏటా వేసవికాలంలో ఈ నాలుగు నెలలు ఎండ దృష్టిలో పెట్టుకొని.పాద చోరులకి. వాహనదారులకి జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించిన ప్రజలకి సౌకర్యార్థం చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెల జనార్దన్ రావు, పలుకూరి బంగార్రాజు. సయ్యపు రెడ్డి శ్రీనివాసరావు. పల్లెలు జోగారావు, దొండా గోదావరి బాబు, సయ్యపు రెడ్డి రాజా, గుమ్మడి ప్రసాద్, దొండ గణేష్. కోవెల సత్యనారాయణ. పినపాత్రుని రమణబాబు. దొండ వరహాలు బాబు. అడప వరహాలు బాబు. కోవెల జయ బాబు. ఆ దత్రావ్ రాజా. దొరబాబు.తెప్పల నాగేష్.గండి బోయిన శ్రీనివాసరావు షేక్ అప్ప సాయిబు షేక్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

బుర్రకథ అప్పలనాయుడుకు ఘన నివాళి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు సోదరులు మిడతాడ అప్పలనాయుడు (బుర్రకథ) గతనెల 30న ఆదివారం మృతి చెందగా, బుధవారం గ్రామంలోని స్వగృహంలో పెదకర్మ నిర్వహించారు. ఈసందర్భంగా పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు వెంకటేశ్వరరావు, టిడిపి యువ నాయకులు గండి వంశీ దీప్ పలువురు నాయకులు బుర్రకథ అప్పల నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బుర్రకథ అప్పలనాయుడు వందలాది బుర్రకథ ప్రదర్శనలు చేసి ఉత్తరాంధ్ర ప్రజానీకం మన్ననలు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సాలాపు వెంకటేశ్వరరావు,ఇందల వెంకట రమణ, గండి ముత్యాలనాయుడు, రొంగలి దేముడు బాబు, దొడ్డి సూర్య ప్రకాష్, గొర్లి చైతన్య, బైలపూడి దేముడు, బంతికోళ్ల పద్మ, గండి దేముడు, బోకం జోగినాయుడు, లాలం నాయుడు, సబ్బవరపు నరసింహమూర్తి, పల్లా రమణ, సబ్బవరపు రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే అనేక చట్టాలను అధ్యయనం చేయాలి

ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి వి.ఆర్. కె. కృపాసాగర్

విశాలాంధ్ర-సబ్బవరం : విద్యార్థి దశలోనే అనేక చట్టాలను అధ్యయనం చేయాలని, ప్రతి చట్టం మీద సంపూర్ణ అవగాహన ఉండాలని ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి వి ఆర్. కె. కృపా సాగర్ అన్నారు.మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం లో న్యాయవిద్య-న్యాయవాద వృత్తి అనే అంశం మీద గౌరవ ఉపన్యాసం నిర్వహించారు.గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి వి.ఆర్.కె.కృపాసాగర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రో.డి.సూర్య ప్రకాశరావు స్వాగత ఉపన్యాసం చేసారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయ మూర్తి వి ఆర్ కె కృపా సాగర్ మాట్లాడుతూ ఒక సారి కోర్స్ పూర్తి ఐతే బయట ప్రపంచంలో మనలను పట్టించు కునే వారు ఉండరని మనకు మనమే ఎదగాలని, అందుకే ఉన్న సమయం ను సద్వినియోగం చేసుకుని యూనివర్సిటీ లో ఉన్న అవకాశాలు అంది పుచ్చు కుని ఎదగాలని అందుకు తగ్గ వాతావరణం ప్రతి విశ్వవిద్యాలయం లో కల్పించబడిందని తెలుపుతూ యూనివర్సిటీ అంటే చదువువుల నిలయం అని అన్నారు.అందుకు ముఖ్యం గా విద్యార్థి దశలో అనేక చట్టాలను అధ్యయనం చేయాలని, విశ్వవిద్యాలయం మహా అయితే ఇక్కడ సుమారు 60 సబ్జెక్ట్ వరకు చదువగలరని, అదే సమయం భారదేశం లో ఉన్న అన్ని హైకోర్టు లు మరియు గౌరవ భారత సుప్రీం కోర్ట్ ప్రతి రోజు అనేక తీర్పు లను వె లువరిస్తున్నాయని వీటన్నిటిని అధ్యయనం రోజువారీ గారి అధ్యయనం చేస్తూ సమాజంలో కళనుగుణం గా వచ్చే మార్పులమీ ద మరియు, క్రొత్త గా వచ్చే ప్రతి మార్పు లమీద అవగాహనా ఉన్నపుడే రానించగలరని అన్నారు.ఈ కార్యక్రమం లో విశ్వావిద్యాలయ ఇంచార్జి రిజిస్ట్రార్ డా. విశ్వచంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని డిఎస్ పి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మత్స్యకార గ్రామమైన పూడిమడక సముద్రతీరంలో మెరైన్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సాగర్ కవచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సముద్ర మార్గం గుండా ఉగ్రవాదులు చొరబడకుండా పోలీసులతో తీరంలో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ సీఐ, ఎస్ఐ, మెరైన్ సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న సీఎంఆర్ అధినేత

విశాలాంధ్ర-అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానంలో బుధవారం సీఎంఆర్ అధినేత మావూరివెంకటరమణ దంపతులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనకు తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్, ఈవో వెంపల్లి రాంబాబు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మూరిశెట్టి శంకర్రావు, కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాస రావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి తోటల ద్వారా అధిక రాబడిపై అవగాహన : డిఆర్ డిఎ పిడి సుచిదేవి

విశాలాంధ్ర-యస్.రాయవరం : కొబ్బరి తోటలు సాగు ద్వారా అధిక రాబడిపై అవగాహన చేసుకొవాలని జిల్లా డిఆర్ డిఎ పిడి సచిదేవి అన్నారు బుధవారం మండలంలో వమ్మవరం గ్రామంలో ఆమె పర్యటించిన సందర్భంగా స్థానిక సచివాలయంలో పలువురు రైతులతో సమావేశం అయ్యారు. జిల్లాలోని ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు రాబడి భాగంగా ఎస్ .రాయవరం మండలంలోని కొబ్బరి సాగు అధికంగా ఉండడంతో ఈ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొబ్బరి సాగు ద్వారా వచ్చే రాబడి అంతర పంటలు పండించడం పై దృష్టి సారించాలని సూచించారు. పురుషుల తో సమానంగా మహిళలు కూడా ఒక గ్రూపుగా ఏర్పడి ప్రకృతి వ్యవసాయంపై సాగు చేసే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ సమావేశంలో రైతులు ఇటీవల కొబ్బరి పాటలకు తెగులు బెడద ఎక్కువగా ఉండడంతో దిగుబడి శాతం తగ్గిపోయిందని దాంతో రైతులకు తీవ్ర నష్టం వాటాలుతుందని ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి తెల్ల దోమ తెగులు బెడద తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు బెడద వల్ల పంట నష్టం జరుగుతుందని తెలియజేశారు .కొబ్బరి చెట్లు పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల జీవనోపాధి సర్వే పనితీరును పరిశీలించి గ్రూపు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సత్య వేణి వెలుగు ఏపీఎం శివప్రసాద్, గ్రామ సర్పంచ్ పాలపర్తి పాపారావు, ఎంపీటీసీ బాలం సూరిబాబు, మాజీ ఎంపిటిసి పల్లెల బుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,టిడిపి నాయకులు కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని నారపాడు పంచాయతీ శివారు బలిజపాలెం గ్రామంలో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం 3వ వార్షికోత్సవం వేడుకలు ఆలయ ధర్మకర్తలు వైస్ ఎంపీపీ-2 మామిడి లక్ష్మి కొండాజీ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేనాపతి దుర్గ అప్పారావు, ఉత్సవకమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు, పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరికీ ఎల్లప్పుడూ ఉండాలని, ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి శంకరరావు, సాలాపు వెంకటేశ్వరరావు, ఇందల వెంకట రమణ, కో ఆప్షన్ సభ్యులు గొర్లి నూకరాజు, మాజీ సర్పంచ్ తాసుబిల్లి కనకరాజు, వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, ఐ డి బాబు, సిరపరపు వాసు, బత్తిన వెంకట్, బలిజిపాలెం వైస్సార్సీపీ నాయకులు మామిడి రాము, ముక్క శ్రీను, కె చక్రీ, గండి రవికుమార్ యువసైన్యం ఉన్నారు.

రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ఆదుకోవాలి

విశాలాంధ్ర-నక్కపల్లి : రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ఆదుకోవాలని, గతంలో ఉన్న చంద్రన్న భీమా ఎటువంటి షరతులు లేకుండా అమలుచేయాలని బిసి సాధికారిత రాష్ట్ర శెట్టిబల్జీ నీరా ట్రాడీటాపర్స్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు బుధవారం తెలిపారు. ఈమేరకు చినదొడ్డిగల్లు గ్రామంలో చెట్టుపై నుండి క్రిందకు పడిపోయి గాయపడ్డి చికిత్స పొందుతున్న దొంగల శ్రీను ఆయన కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో చెట్లపై నుండి పడిపోయిన కల్లుగీత కార్మికుల గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని, గతంలో ఉన్న చంద్రన్న భీమా ఎటువంటి షరతులు లేకుండా అమలుచేయాలన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగడం వల్ల వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఇటువంటి గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుర్తి పాండురంగ, కొర్ని బంగారు కాసు, గొంప బుజ్జి, మునసా సత్తిబాబు, దుంగా అప్పలరాజు, తదితరులు ఉన్నారు.

సంఘం ఎన్నికల ప్రశాంతం...

విశాలాంధ్ర-కంటోన్మెంట్ విజయనగరం: ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ జిల్లా విభాగం ఎన్నికలు బుధవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పి.ఎస్.జి. బాల కృష్ణ వ్యవహరించారు. విజయ నగరం ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా డా.రెడ్డి. కృష్ణ, కార్యదర్శిగా డా.సి.హెచ్ దీన కుమార్, ఉపాధ్యక్షులుగా డా. టి. ధర్మారావు, కోశాదికారిగా డా. కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి గా డా. ఆర్ శారద ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర సంఘము సంయుక్త కార్యదర్శి డా.ఎల్.విష్ణు, డా.ఎల్. రాజా రవికుమార్ పాల్గొన్నారు.